# ప్రేమపంట

రచన : శ్రీమతి ఆర్. వసంత



(రచయిత్రి)

ప్రకృతి ఎంతో రమణీయంగా వుంటుంది, వాటిని చూడగా మనసుకు ఆనందం, ఉత్సాహాన్ని కలుగజేస్తుంది. అలాగే మానవుల జీవితాలు సుఖ శాంతులతో ఆనందంగా వుండాలని కోరుకొంటారు.

రాంబాబు జీవితం కూడా సంతోషంగా, ఆనందంగా వుండేది. అది కాలేజి చదువుకొనే రోజులు. విద్యార్థి దశ అంటే, పవిత్రమైనది సంతోషానికి సంతోషం, విజ్ఞానానికి విజ్ఞానం, కలిసి వున్నటువంటి రోజులు. అటువంటి రోజులు తిరిగి రమ్మన్నా రాలేవు.

ఆ రోజు పరధ్యానంగా కాలేజి కాంపౌండులో నడుచుకొంటూ వెళుతూ వుంటే 'హేయ్!' అని బుజంపైన చెయ్యి వేసి హుషారుగా రాధ "ఏమిటి బాబూ! ఏదోనీలో పరధ్యాన్నంగా ఆలోచించుకొంటూ, వచ్చే పోయే వారినైనా చూడకుండా వెళ్లుతున్నావు' అన్నది.

"మరేం లేదు! నాన్న వుత్తరం వ్రాశారు. మూడు నెలలలో పరీక్షలు అవుతుంది. సెలవులకు యింటికి రాగానే నీకు పెండ్లి చెయ్యాలంటుంది మా అమ్మ!" అని తెలిపాడు రాంబాబు.

రాధ "హుష్... అంతే కదా! మూడు నెలలు తర్వాత చూద్దాం. బాబూ! యీ రోజు సాయంత్రం ఇంగ్లీషు పిక్చర్ పోదాం. 'మిస్‌లాండ్' లో యీ రోజు ప్రారంభం. నా మాట కాదనకు...ప్లీజ్!" అన్నది ప్రాధేయ పూర్వకంగా.

రాంబాబు తన విచారాన్ని కనిపించనీయక— "చూడు రాధ! నీవు శ్రీమంతుల బిడ్డవి. నేను సామాన్య రైతు కుటుంబానికి చెందిన వాణ్ణి. ఇలాగ సినిమాలకు, షికార్లకు వెళుతూ వుంటే ఇక చదువుకు స్వస్తి చెప్పవలసి వుంది" అన్నాడు.

"ఎందుకు బాబూ! నీవు కాలేజికంతకు క్లవర్ స్టూడెంటువని అందరకు తెలుసు. నాకు నీలా లేక పోయినా, నీ దయ వలన తెలియనివి తెలుసుకొంటూ, మంచి మార్కులు తెచ్చుకొంటున్నాను." నడుస్తున్న రాంబాబును నిలిపి "నా మాట కాదనకు" అని చేతులు పట్టుకొన్నది.

రాంబాబు "సరే" అని ఒప్పుకొన్నాడు.

రాధ సంతోషంగా ప్రక్కన ఎవ్వరు వుండేది చూడనైనా చూడకుండా రాంబాబు బుగ్గ మీద ముద్దు పెట్టి "థ్యాంక్యూ...కాలేజి వదలిన వెంటనే నా కోసం వుండు" అని సంతోషంతో తన క్లాసుకు వెళ్ళిపోయింది.

రాధకు సంతోషం కలిగితే తాను ఏం చేస్తున్నది తనకే తెలియకుండా ప్రవర్తిస్తుంది. ఇద్దరు Bsc చదువుతున్నారు. బాబు తెలివైన స్టూడెంటు కావడంవలన, అతనితో పరిచయం చేసుకొని, తనకు

తెలియని విషయాలు తెలుసుకొంటూ, నోట్సులు తీసుకొని వ్రాసుకొని, బాగుగా చదువుతూ మంచి మార్కులు తెచ్చుకొని అతనితో సమానంగా తెలివి గల విద్యార్థినిగా పేరు తెచ్చుకొన్నది.

రాంబాబుకు రాధ అంటే చాలా యిష్టం. మొదట వారి చదువుల కోసం స్నేహంగా వుంటేను, చివరకు ఆ స్నేహం ప్రేమ, అనురాగంతో పూయసాగింది.

ఆ రోజు సినిమాలో ప్రక్కప్రక్కన కూర్చున్నారు. రాధ రాంబాబు చెయ్యిని వాటేసుకొని బుజంపై తల వుంచి "బాబూ! ఇలాంటి సంతోషం కోసం యిక్కడకు వచ్చానే కానీ, సినిమా చూడడానికి కాదు. కాలమంతా యిలాగ వుండిపోతే బాగుండును కదా" అని పిచ్చి-పిచ్చిగా వాగసాగింది.

రాంబాబుకు రాధ ఏది చేస్తేనూ కాదనలేకపోయే మనస్తత్వం కలవాడు. ఇటువంటి సంఘటనలు తన జీవితంలో రమ్మన్నా రావు. ఎదుటి వారిని సంతోషంచూ చూసుకొని, తాను సుఖంగా వుండాలని అతని కోరిక. అతని చెయ్యిని వాటేసుకొని, బుజంపై తల వాల్చి ఆ సంతోషంలో అలాగే నిద్ర పోయింది రాధ.

రాంబాబు ఒక్కడే ఆ రోజు సినిమా చూశాడు. సినిమా వదలిన వెంటనే టాక్సీ చూసుకొని హాస్టల్లో రాంబాబును దింపి, "బాబూ! చెప్పడం మరచాను. మీ పరీక్ష ఫీజు యీ రోజు ఆఫీసులో కట్టేశాను" అని "డ్రైవర్! పోనీ ..గుడ్ నైట్" అని వెళ్ళి పోయింది.

రాంబాబు ఏదేదో చెప్తామని అనుకునేంతలో కారు వెళ్ళిపోయింది.

రాంబాబుకు ఏం చెప్పాలో తెలియక, హాస్టల్లో కొంత అన్నం తిని, తన రూముకు వెళ్ళి పడుకొన్నాడు. నిద్ర పట్టలేదు. బెడ్ మీద అటు-యిటు దొర్లుతున్నాడే కానీ, సరిగా నిద్ర పోలేక పోయాడు.

"రాంబాబూ...రాంబాబూ!" అని అంటూంటే, చదువుతున్న పుస్తకం మాని, తల ఎత్తి చూశాడు.

' కథాంజలి ' దీపావళి సంచికకు మా హృదయపూర్వకమైన శుభాకాంక్షలు

Estd. 1957 Phone : 20373



ఎల్లప్పుడూ...

మా ప్రసిద్ధి చెందిన

* జంకాళాలు * బెడ్‌షీట్లనే

ఉపయోగించండి.

ఆంధ్ర ప్రదేశంలో మా ప్రతినిధిగా చేయుటకు సమర్థులైన వారి నుండి దరఖాస్తు కోరబడుచున్నాము.

—: తయారించు వారు :—

**Rainbow Industrials**

P. B. No. 261 : : BHAVANI - 638 302

ఎదురుగా అందమైన అమ్మాయి రోస్ చీర, జాకెట్టు, తల నిండా పూలు పెట్టుకొని నవ్వుతూ—

"నా పేరు రాధ...మిమ్మల్ని వచ్చినప్పటినుండి చూస్తున్నాను. ఎల్లప్పుడు చదువుతూ వుంటారు మీ పేరు కాలేజీలో బెస్ట్ స్టూడెంటు లిస్టులో కన బడ్డది. నేను జువాలజీలో చాలా పూర్! దయచేసి నాకు సాయంత్రం వేళల్లో ట్యూషన్ చెప్తారా-ప్లీజ్!" అన్నది.

రాంబాబుకు ఏం చెప్పాలో తెలియకుండా పోయింది. అన్ని దానాలలో విద్యాదానం గొప్పదని అందరూ చెప్తూ వుంటారు. "ఏమిటి ఆలోచిస్తు న్నారు? మీకు ఎంత ఫీజు కావాలంటేను యిచ్చు కొంటాను దయచేసి కాదనకండి" అని ప్రాధేయ పడుతూ వుంటే—

రాంబాబు "సరే" అన్నాడు.

"థాంక్స్...ఇదిగోనండి నా అడ్రసు. మీ హాస్టల్ వెనుక వీధిలోనే నా యిల్లు" అని చెప్పి వెళ్ళి పోయింది.

ఆనాటి నుండి రాధ యింటికి వెళ్ళి ట్యూషన్ చెప్పడం ప్రారంభించాడు రాంబాబు. రాధ యిల్లు చాలా పెద్దది. తోటమాలి, ఇద్దరు నౌకర్లు, వంట వండేందుకు వంటమనిషి సీతాలు వుంటున్నారు. వారు రాధ మాటలకు ఎదురు చెప్పేవారు కారు. రాధ తండ్రి జమీందారు కావడం వలన అమ్మాయి రాధ చదువుకోసం పట్నంలో ఒక యిల్లు కొన్నాడు.

ట్యూషన్ అయిపోయిన వెంటనే హాస్టలుకు వచ్చి రాత్రి 11 గంటలు దాకా చదివేవాడు. ఉదయం 4 గంటలకు లేచి కాలకృత్యాలు తీర్చుకొని 8-80 దాకా చదివి, తర్వాత కాలేజీకి వెళ్ళేవాడు.

ఇలాగ కొన్నిరోజులు గడిచింది. రాధ రాంబాబు సహకారంవలన బాగుగా చదివి, కాలేజీలో మంచి మార్కులు తీసుక రాసాగింది. ఒకనాడు టేబుల్ మీద ఇరువురు కూర్చున్నారు. రాంబాబు కెమిస్ట్రీ పాఠం ఇన్‌స్ట్రెస్టువా పుస్తకం చూచి చెప్తూ వున్నాడు. రాధ తదేకంగా పాఠం వింటుందని అనుకొన్నాడు. ఇంతలో రాధ తన దగ్గరకొచ్చి రాంబాబు బుగ్గల మీద ముద్దు పెట్టుకుంది.

అకస్మాత్తుగా అలా జరిగినందులకు రాంబాబు ఆశ్చర్య పడ్డాడు. తాను ఏం చెయ్యాలో, ఎలా మాట్లాడాలో తెలియకుండా పోయింది. ఒక ప్రక్క తాను పాఠం చెప్తూ వుంటే యిలా చేసిందే అని కోపం మరోప్రక్క జాలి కలిగింది. వెంటనే రాధ చెంపల్ని 'ఛెళ్-ఛెళ్' అని వాయించి ఏమీ మాట్లాడ కుండా హాస్టల్‌కు వచ్చేశాడు.

హాస్టల్‌లో తన పడకలో పడుకొని, దొర్లుతూ వున్నాడు రాంబాబు

నిద్ర పట్టడం లేదు. రాత్రి 10-30 అయింది. 11 గంటలు అయింది. వెంటనే లేచి హాస్టల్ ఫోన్ దగ్గరకు వెళ్ళి, కొన్ని నెంబర్లు డైల్ చేశాడు.

"అవతల "హలో..." అని రాధ కంఠం విన బడ్డది.

రాంబాబు కోపంగా "హల్లో...నేను రాంబాబుని మాట్లాడడం! జీవితంలో ఎన్నో ఆశలు పెట్టు కొన్నాను. నీవు నాలాగే బాగా చదివి, గొప్ప డాక్టరు కావాలని ఆశ పడ్డాను. కానీ...కానీ...నీ మనసులో చపలం వుంది. ప్రేమ అనేది కామంతో నిండి వుంది. నీతో చెప్పకుండా వచ్చినందుకు క్షమించు. నీకు, నాకు స్నేహం ఈ నాటితో అంతమైనది. ఇక నీ మొఖం నాకు చూపించకు. గుడ్ బై" అని అవతలి కంఠం మాట్లాడేంతలోగా ఫోన్ పెట్టేశాను.

మరుసటి రోజు నుండి కాలేజికి ఏడు రోజులు సెలవు పెట్టాడు. రాంబాబుకు ఏదో తీరని ఆవేదన; తాను ఏదో పోగొట్టుకున్నవాడిలాగా బాధ పడసాగాడు. ఇలా వారం రోజులు జరిగింది. కాలేజికి పోయిన రోజులు జరిగింది. కాలేజికి పోయినయెడల కొంత బాధ తగ్గుతుందని భావించాడు. క్లాసులో కూర్చొని పాఠాలు లెక్చరర్లు చెప్తూ వుంటే ఏదీ మనసుకు ఎక్కడం లేదు.

సాయంకాలరి కాలేజి వదిలారు. రాంబాబు రాధను చూచి "రాధా! నీతో మాట్లాడాలి. పార్కుకు వస్తావా?" అన్నాడు.

రాధ కూడా మాట్లాడకుండా అతని వెంట వెళ్ళింది. పార్కులో బెంచిమీద రాంబాబు కూర్చు న్నాడు. ప్రక్కన రాధ కూర్చున్నది.

తప్పు చేసిన వారిలాగ ఎవరూ మాట్లాడలేదు. రాంబాబు తల వంచుకొని "రాధా! అమ్మా, నాన్న పేదవారైనా కొంత వున్నదానితో పంటలు పండించి, నన్ను చదివిస్తున్నారు 'ప్రేమ' అనేది తెలియ కుండా ఎప్పుడూ 'చదువు... చదువు' అంటూ తిరిగేవాణ్ణి. పెద్ద చదువులు చదవాలి అనే ధ్యాసతో ఉంటూ వున్నాను.

"వారం రోజులుగా నా మనసు నాలో లేదు. నీవు చేసిన పనికి నిన్ను ద్వేషించాలని ప్రయత్నిం చాను. ఫలించలేదు. నీ భావన చేష్టలు ప్రేమికుల లకు వుందా? అని నాలో నేను ప్రశ్నించుకున్నాను. ద్వేషంలో నీవు నా మనసంతా, లేదు - నా శరీర మంతా నిండిపోయావు. నిజం చెప్పాలంటే వారం రోజులుగా నిన్ను ప్రేమిస్తున్నాను. ఇప్పటికి నిన్ను ఆరాధిస్తున్నాను నేను కోపంలో నిన్ను కొట్టాను. నన్ను 'క్షమించు' అని దుఃఖంతో చెప్పలేక పోయాడు.

రాధ రాంబాబు తల ఎత్తి చూచింది. తను బాధ పడడం చూచి వెంటనే అతన్ని కౌగలించుకొని, తనివితీరా తన గుండెలకు హత్తుకొని అతని మన సును శాంతింపజేసింది.

ఆనాటినుండి ఇరువురూ ప్రేమజంటలవలె యీ లోకంలో సంతోషంగా తిరిగారు. కాలేజి సెలవులు వస్తే బయట ఊర్లకు వెళ్ళి సంతోషంగా గడిపే వారు. రాధ ఏది చెప్తే అలా నడచుకొనేవాడు రాంబాబు.

(సశేషం)

కథాంజలి" దీపావళి సంచికకు మా హృదయ పూర్వకమైన శుభాకాంక్షలు!

